

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 14 జూలై 2024 8 పేజీలు


# మధ్యాహ్న భోజనానికి తప్పని తిప్పలు

## - కిచెన్ షెడ్ లేక ఆరుబయటే వంటలు

## - తంటాలు పడుతున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు



**సూర్య కోనరావుపేట**

ప్రభుత్వం విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తుంది. కానీ వంట చేసేందుకు సరైన వసతులు గదులు లేక మధ్యాహ్న భోజన నిర్వాహకులు తంటాలు పడుతున్నారు. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రైమరీ పాఠశా లల్లో కిచెన్ షెడ్స్ లేక చెట్ల కిందనే వంటలు చేస్తు న్నారు. ప్రస్తుతం



వర్షా కాలం కావడంతో వంట చేసేం దుకు నానా ఇబ్బందులు పడుతు న్నారు. ఏడు నెలలుగా మధ్యాహ్న భోజన నిర్వాహకులకు జీతాలు లేక,కనీసం విద్యార్థులకు అందించే గుడ్లకు కూడా డబ్బులు ఇవ్వడం లేదని,డబ్బుల్లేక అప్పులు చేసి వంటలు చేస్తున్నామని, ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ వేతనాలను చెల్లించాలని కోరుతున్నారు.గత ప్రభుత్వం హైస్కూల్లో కిచెన్ షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా పనులు చేపట్టిన కాంట్రాక్టర్ బిల్లులు రాకపోవడంతో పనులను నిలిపివేశాడు. సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి కిచెన్ షేడ్ నిర్మాణాన్ని పూర్తిచేసేలా చర్యలు తీసుకొని అందుబాటులోకి తీసుకు రావాలని గ్రామస్తులు కోరుతున్నారు. (మిగతా 2లో)

## సబ్బండ వర్గాల అభ్యున్నతికి సిఎం రేవంత్ రెడ్డి కృషి

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య రాజన్న సిరిసిల్ల 8లో



## ఘనంగా శాకంబరీ ఉత్సవాలు

### - క్యారేట్ మాలల అలంకరణలో దుర్గాభవానీ అమ్మవారు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడ శాకాంబరీ ఉత్సవాలలోభాగంగా శనివారం అమ్మవారిని క్యారేట్ మాలలతో అలంకరించారు.ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష హారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్, కార్పోరేటర్ వంగల శ్రీధేవి, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గోన్నారు.



## ట్రాక్టర్ దొంగతననికి పాల్పడిన నలుగురు దొంగలు అరెస్ట్

### - సీసీ కెమెరాల ఆధారంగా దొంగల పట్టివేత

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సూర్య వేములవాడ (వివరాలు 2లో)



### గంభీరావుపేటలో నిర్మించిన....

## డబల్ ఇళ్ల రీ సర్వేకు మోక్షమెప్పుడో....!

- డబల్ ఇళ్ళు లబ్ధిదారులకు అందేనా...!
-కేటాయింపు లేకుండానే 38ఇళ్లలో నివాసం...!
- అర్హులకు కాకుండా అనర్హులకు ఇచ్చారని గతంలో నిరసనలు...!
- పలుమార్లు ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం
- పట్టించుకోని అధికారులు.....!

సూర్య గంభీరావుపేట (వివరాలు 2లో)



# ట్రాక్టర్ దొంగతనికి పాల్పడిన నాలుగురు దొంగలు అరెస్ట్

**వేములవాడ, సూర్య**

ఆన్లైన్ బెట్టింగులకు అలవాటు పడిట్రాక్టర్ దొంగతానికి పాల్పడిన బోయినిపల్లి మండలం వరదవెల్లికి చెందిన మంధల సాయి, మంధల వెంకటేష్, మంధల వంశీ, నిర్మల్ జిల్లా మొహోలాకి చెందిన గంజాయి పోశెట్టిలను అరెస్టు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వర్ధవెల్లి గ్రామానికి చెందిన సాయి, వెంకటేష్, వంశీలు ఆన్లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి డబ్బులు సరిపడక బోయినపల్లి మండలం రాజన్న పేటకు చెందిన ఈడుగు కనుకయ్య తన పొలంలో దున్నటానికి ట్రాక్టర్ ను పెట్టుకోగా, అధి గమనించి, అట్టి ట్రాక్టర్ ను దోంగలించి అమ్మలని నిర్ణయించుకొని రాత్రి సమయంలో ఎవరు లేనిధి చూసి ట్రాక్టర్ కు ఉన్న కేజి వీల్స్ ను అక్కడే వదిలేసి ట్రాక్టర్ కు ఉన్న కల్టీవేటర్ తో సహ దొంగలించుకుని పారిపోవడం జరిగిందన్నారు. దీంతో ఈడుగు కనుకయ్య



బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోధు చేసి ధర్యాప్తులో భాగంగా వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆధ్వర్యంలో సిఐ శ్రీనివాస్, ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్, కానిస్టేబుళ్లు కోటేశ్వర్, తిరుపతిలతో టీం ఏర్పాటు చేసి సిసి కెమెరాల ఆధారంగా నిందుతులు ట్రాక్టర్‌ను రాజన్నపేట నుంచి దేహాశాయిపల్లి, రత్నంపేట, గుండన్నపల్లి, కోరెం, వట్టెంల, నూకలమర్రి, నర్సింగాపూర్ (చందుర్తి మండలం), మల్యాల (చందుర్తి మండలం), లింగన్నపేట (రుద్రంగి మండలం) మనాలా, భీమ్‌ఘల్, ఆర్మూర్ తో పాటు వివిధ గ్రామాల మీదుగా లోకేశ్వరం మండలంలోని మోడెం గ్రామానికి చేరుకొని అదే గ్రామానికి చెందిన గంజాయి పోశెట్టి అమ్మగా అట్టి నలుగురు నింధితులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి జాన్ డీర్ ట్రాక్టర్, కల్టివేటం (4,50,000/- రూపాయల విలువ) స్విఫ్ట్ డిజైర్ కార్, ద్విచక్ర వాహనం,05 మొబైల్ ఫోన్లు లను స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలకు గురైతే వెంటనే ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ నిషేధం అని ఆన్లైన్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ శ్రీనివాస్, ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్,కానిస్టేబుల్ కొటేశ్వర్,తిరుపతి లను అభినందించి రివార్డు అందజేశారు. ఎస్పీ వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.

### గంభీరావుపేటలో నిర్మించిన....

# డబల్ ఇళ్ల రీ సర్వేకు మోక్షమెప్పుడో....!

**సూర్య గంభీరావుపేట**



పేదల సొంతింటి కల నిజం చేస్తామంటూ గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లు పేదలకు కేటాయించకపోవడంతో ఇష్టరాజ్యంగా పైరవీకారులు నేతల అనుచరులు వారి బంధు గణాన్ని రప్పించి వాళ్లకి ఇళ్లు అప్పగించినట్లు ఆరోపణలు ఉన్నాయి.. గంభీరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా డబల్ బెడ్ రూమ్ ఇల్లు 272 నిర్మించారు. బీసీ కాలనీలో 168 ఎస్సీ కాలనీలో 104 నిర్మించారు. ఇళ్లులేని నిరుపేదలకు అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం నాలుగైదు సార్లు గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. డబల్ ఇళ్లు పంపిణీ సమయంలో అర్హుల జాబితా బయట పెట్టకుండా ప్రజాప్రతినిధులు అప్పటి మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కేటీఆర్ వెళ్ళిపోగానే పెద్ద ఎత్తున ప్రధాన రహదారిపై లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు. గ్రామ సభలో ఎంపిక చేసిన పేర్లను కాకుండా అధికారులు ప్రజాప్రతినిధులు నేతలు వారికి ఇష్టం వచ్చిన వారికి డబల్ ఇల్లు పంపిణీ చేశారని అర్జీదారులు చాలాసార్లు తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసనలు వ్యక్తం చేశారు. ప్రజావాణిలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు పలుమార్లు ఫిర్యాదు చేసినా గాని ఇంతవరకు రీసర్వే మాత్రం చేయడం లేదని అర్జిదారులు ఆందోళన చెందుతున్నారు. బీసీ కాలనీలో 168 ఇళ్లకు గాను 130 మాత్రమే పంపిణీ చేశారు. ఇంకా 38 ఇళ్లు ఖాళీగా ఉండడంతో అర్జీదారులు నిరుపేదలు అందులో నివాసం ఉంటున్నారు. గతంలో నివాసం ఉంటున్న వారి దగ్గరికి పోలీసులు రెవెన్యూ అధికారులు ఖాళీ చేయించే ప్రయత్నం చేయగా ఆందోళన చేశారు. అర్హులకు కాకుండా అనర్హులకు డబల్ ఇళ్లు పంపిణీ చేశారని మేమే నిజమైన లబ్ధిదారులమని చెప్పడంతో మీరు ఖాళీ చేస్తేనే రీ సర్వే చేయించి నిజమైన అర్హులను గుర్తించి రెండు మూడు రోజులలో పంపిణీ చేస్తామని హామీ ఇవ్వడంతో ఆక్రమణదారులు ఇళ్లను ఖాళీ చేశారు. నెల రోజులైనా రీసర్వే చేయకపోగా అర్హులను గుర్తించకపోవడంతో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కాకపోవడంతో అర్జీదారులు ఖాళీగా ఉన్న 38 ఇళ్ల తాళాలు పగలగొట్టి అందులో నివాసం ఉంటున్నారు. తదనంతరం ఎన్నికల కోడ్ రావడంతో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత రీ సర్వే చేయిస్తామని తహసిల్దార్ హామీ ఇచ్చారు. దాదాపు పది నెలలు గడుస్తున్న ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబల్ ఇళ్లను నిజమైన నిరుపేదలకు కాకుండా కొందరు ప్రజాప్రతినిధులు అధికారులు డబ్బులకు కక్కుర్తి పడి అనర్హులకు ఇల్లు కేటాయించారని ఆరోపణలు ఉన్నాయి. గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ శ్రీధర్ పంతులు కూడా డబల్ ఇళ్ల అవకతవకలపై రీ సర్వే చేయించి అనర్హులను తొలగించాలని జిల్లా కలెక్టర్ కు గతంలో ఫిర్యాదు కూడా చేశాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డబల్ ఇళ్ల అవకతవకలపై రీ సర్వే చేయించి నిజమైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించాలని పలువురు కోరుతున్నారు.

**-38 డబల్ ఇళ్ళకు అర్హులను గుర్తించేదెప్పుడో...!**

బీసీ కాలనీలో నిర్మించిన 168 ఇళ్లకు గాను 130 మాత్రమే అధికారులు పంపిణీ చేశారు. మిగతా 38 ఇళ్లకు దరఖాస్తుల స్వీకరించినా ఇంతవరకు అర్హులను గుర్తించకపోవడంతో ఎప్పుడు పంపిణీ చేస్తారని అర్జదారులు ఆశతో ఎదురు చూస్తున్నారు..

**- ఉన్నతాధికారుల ఆదేశాలు రాగానే అర్హులకు న్యాయం చేస్తాం**



గంభీరావుపేట మండల కేంద్రంలో బీసీ కాలనీలో నిర్మించిన డబల్ ఇళ్ల విషయంలో 38 ఖాళీగా ఉండడంతో ఎలాంటి కేటాయింపు లేకుండానే అర్జీదారులు ఇళ్లలోకి చొరబడి తాళాలు పగలగొట్టి నివాసం ఉంటున్నారు. ఇన్ని రోజులు ఎన్నికల బిజీలో ఉన్నాం. ఉన్నతాధికారులకు ఇక్కడి సమస్యను వివరించాం. ఇంతవరకు ఎలాంటి ఆదేశాలు రాలేదు. ఆదేశాలు రాగానే అర్హులకు తప్పకుండ న్యాయం జరిగే విదంగా కృషి చేస్తాం...

**-భూపతి తహసిల్దార్, గంభీరావుపేట.**

# పున్నం చందర్ కు ఇన్స్పైరింగ్ సైకాలజిస్టు అవార్డు

**సూర్య సిరిసిల్ల టౌన్**

మానసిక సమస్యలు,మత్తు పదార్థాలు, ఆత్మహత్యల నిరోధంపై గత 15 సంవత్సరాలుగా రాష్ట్ర స్థాయిలో విశేష కృషి చేస్తున్న ప్రముఖ సైకాలజిస్ట్ పున్నంచందర్ కు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఇన్స్పైరింగ్ సైకాలజిస్ట్ అవార్డును శనివారం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో మాజీ మంత్రి త్రిపురాన వెంకటరత్నం, మాజీ కేంద్ర మంత్రి ఎస్.వేణుగోపాల చారి,యాక్టర్ కే.వి.ప్రదీప్ చేతుల మీదుగా స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ సైకాలజిస్ట్సఅసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీ.పి.ఏ.రాష్ట్ర అధ్యక్షుడు



డాక్టర్ మోత్కూరు రాంచందర్ మాట్లాడుతు సైకాలజీ రంగంలో ఎన్నో అద్భుత ప్రయోగాలు చేస్తు విభిన్నమైన పద్ధతుల తో నిర్జీవమైన సమాజంలో అనునిత్యం ప్రేరణ నింపుతున్న పున్నంచందర్ కు అవార్డు ప్రకటించడం గర్వకారణంగా ఉందని అన్నారు. ఆత్మహత్యల నిరోధంపై తాను చేస్తున్న కృషి దేశ వ్యాప్తంగా అనుసరణీయంగా ఉందని,మానసిక సమస్యల నివారణలో అనుసరిస్తున్న పద్ధతులు అద్భుత విజయాలను సాధిస్తుందని పలువురు వక్తలు పున్నంచందర్ ను అభినందించారు. అవార్డు రావడం పట్ల పున్నంచందర్ ను సైకాలజిస్ట్ అలువాల ఈశ్వర్,అడేపు వేణు,అయ్యప్ప రాము, ఎలగొండ ఆంజనేయులు,జె.ఎస్.అరవింద్, వాసాల హరిప్రసాద్ లు అభినందించారు.

# మధ్యాహ్న భోజనానికి తప్పని తిప్పలు

(మొదటి పేజి తరువాయి)

## పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

**-తంగళ్ళపల్లి లక్ష్మి, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు**



గత ఏడు నెలలుగా మాకు జీతాలు రావడం లేదు. దీంతో అప్పులు చేసి వంటలు చేస్తున్నాం. అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించి, వంట చేసేందుకు మాకు అన్ని వసతులు కల్పించాలి.

## కిచెన్ షెడ్డు లేక అవస్థలు పడుతున్నాం

**-వంగపల్లి వెంకవ్వ, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు**



కిచెన్ షెడ్డు లేక ఆరు బయట చెట్ల కింద వంటలు చేస్తున్నాం. కిచెన్ షెడ్డు కు బిల్లులు రాకపోవడంతో నిర్మాణాన్ని నిలిపివేశారు. మాకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం ఇవ్వాలి. వంట చేసేందుకు వంటగ్యాస్ ను ప్రభుత్వమే అందించాలి. కోడిగుడ్లకు ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలి. అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలి.

## శాతవాహన యూనివర్సిటీకి 100 కోట్లు కేటాయించాలి

**- అంజన్న ఏబీవీపీ**

**సూర్య కరీంనగర్ టౌన్**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శాతవాహన యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అంజన్న జెల్లపెల్లి మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ గత ప్రభుత్వం మరియు ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల యూనివర్సిటీ వెనుకబాటు గురైంది అన్నారు, కనీసం మౌలిక వసతులు కూడా కల్పించలేకోవడం సిగ్గుచేటు అన్నారు. శాతవాహన యూనివర్సిటీ లో ఉన్న 12 కోర్సుల్లో 8 కోర్సులు సెల్ఫ్ ఫైనాన్స్ గా మార్చడంవల్ల శాతవాహన యూనివర్సిటీలో విద్యార్థులు మెరిట్ సాధించి సీటును పొందిన కూడా , విద్యార్థులు ప్రైవేటు కళాశాలలో చదివిన విధంగా ఒక్కో కోర్సుకు 35వేల నుండి 45 వేల వరకు ఫీజు కట్టాల్సిన దుస్థితి ఏర్పడింది అన్నారు, శాతవాహన యూనివర్సిటీ ఒక ప్రైవేటు విద్యాసంస్థలాగా ఫీజుల దోపిడీ జరుగుతుంది అన్నారు. ఎప్పటికీ అయిన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్సిటీలోని కోర్సులను రెగ్యులరైజ్ చేయాలి మరియు కొత్త కోర్సులను కూడా ప్రవేశపెట్టాలి అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్రవీడి యూనివర్సిటీకి 100 కోట్లు రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేసారు. గత రెండు సంవత్సరాలుగా phD నోటిఫికేషన్ విడుదల చేయక NET,SETక్వాలిఫై అయిన విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగింది అన్నారు. వెంటనే రిజిస్ట్రార్ మొద్దు నిద్రవీడి పీహెచ్డీ నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు లేనిచో ఎబివిపి ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ ఆఫీస్ ముట్టడిస్తాం అని అన్నారు. అదేవిధంగా హాస్టల్లో రూములు విద్యార్థులకు సరిపోక ఒక్కొక్క రూములలో ఆరుగురు చొప్పున ఉంటున్నారు అన్నారు, వెంటనే నూతన హాస్టల్ భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మల్లేష్,రమేష్,సాగర్ లు పాల్గొన్నారు.

## వివేకానంద ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హరితహారం

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగిందని కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ధనపురి సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ డాక్టర్ CHశ్రీనివాస్, A.O. B శ్రావణ్ కుమార్ మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఈ సంవత్సరం మా కళాశాల ఆవరణలో నీడనిచ్చే చెట్లను నాటి వాటికి ట్రీ గాడ్స్ పెట్టడం జరిగిందని తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సాగర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యతను కూడా స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ ఏవో బి శ్రవణ్ కుమార్, పాల్గొన్నారు.

# జూన్ 25 రాజ్యాంగ హత్య దినం

## కేంద్ర ప్రభుత్వ ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేసిన భారత సురక్ష సమితి

**సూర్య జగిత్యాల**



జూన్ 25 రాజ్యాంగ హత్య దినంగా కేంద్ర ప్రభుత్వ ప్రకటన పట్ల భారత సురక్ష సమితి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జగిత్యాలలోని భారత్ సురక్ష సమితి జిల్లా కార్యాలయంలో శనివారం ఈ మేరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పుప్పాల సత్యనారాయన అక్కినపెల్లీ కాశీనాదం మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పాలనలో ఎమర్జెన్సీ విధించిన జూన్ 25 వ తేదీని "రాజ్యాంగ హత్య దినం" గా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని అన్నారు. 1971 లో జరిగిన ఎన్నికల్లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అధికార దుర్వినియోగానికి పాల్పడిందంటూ అలహాబాద్ కోర్టులో ఇందిరా గాంధీ ప్రత్యర్థి రాజ్ నారాయణ కేసు వేయగా ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా కోర్టు తీర్పునిచ్చింది అన్నారు. సుప్రీంకోర్టు కూడా అలహాబాద్ హైకోర్టు తీర్పును సమర్థించి ఇందిరా గాంధీ తన పదవికి రాజీనామా చేయాలని, తిరిగి ఆరు సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హురాలంటూ ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా తన పదవిని కాపాడుకునేందుకు ఇందిరా గాంధీ 1975 జూన్ 24వ తేదీ అర్ధరాత్రి దేశంలో ఎమర్జెన్సీని విధించిందన్నారు. రాత్రికి రాత్రి దేశంలోని ప్రతిపక్ష నాయకులను, విద్యార్థి నాయకులను జైల్లోకి నెట్టివేసి ఎలాంటి కారణం లేకుండానే లక్షలాదిమంది యువకులను అరెస్టు చేయించిందన్నారు. మీడియా గొంతు నొక్కి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన ఆ చీకటి రోజులను, ఇందిరా గాంధీ చేసిన దురాగతాలను గుర్తుచేసుకోవడం కోసం (సంవిధాన్ హత్య దివస్) రాజ్యాంగ హత్యా దినంగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రకటిస్తూ గెజిట్ విడుదల చేయడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగాన్ని ఎన్నిసార్లు మార్చారు. రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తూ ఎలాంటి నియంతృత్వ పాలనను కొనసాగించారనే విషయాలు నేటి యువతకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 1975 జూన్ 25 నుండి 1977 మార్చి 21 వరకు సుమారు 21 నెలల పాటు దేశంలో విధించిన ఎమర్జెన్సీ తో పౌర హక్కులు కాలరాయపడ్డాయన్నారు. స్వతంత్ర భారత చరిత్రలో బ్లాక్ డేగా ప్రకటించిన ఎమర్జెన్సీ దినాన్ని నేడు రాజ్యాంగ హత్యా దినం గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ సి ఎస్ రాజు, సీనియర్ నాయకులు పుప్పాల సత్యనారాయన, జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నాదం, జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచమళ్ళు, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, నరేందులా శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి, గాధాసు భూమన్న, బాశెట్టీ దుబ్బారజం, సంపత్ రావు, బోగ దేవన్న తదితరులు పాల్గొన్నారు

## వెంకన్నకు ఉద్యమ గాన కోకిల అవార్డు ప్రదానం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ధూమ్ ధామ్ కళాకారుడు, జానపద కళారంగంలో ప్రతిభ కనబర్చిన హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన పుల్ల వెంకన్నను జిల్లా ప్రెస్ భవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఉద్యమ గాన కోకిల అవార్డు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీపుల్స్ మూవ్ మెంట్ అధ్యక్షుడు మేకల చంద్రశేఖర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ముక్కెర సంపత్ కుమార్, టీవీ సినీ గేయ గాయకుడు, రచయిత మురళి, మధు తదితరులు పాల్గొని సత్కరించారు. ఈ సత్కారంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని వెంకన్న అన్నారు.

### సంస్కృతి, సాంప్రదాయాలు మన ఔన్నత్యాన్ని చాటుతాయి

## ఆల్ఫోర్స్‌లో మెహిందీ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



ప్రపంచంలో మన దేశానికి ఒక ప్రత్యేక స్థానం ఉందని, సంస్కృతి, సాంప్రదాయాలు మన ఔన్నత్యాన్ని చాటుతాయని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మెహందీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినీలు వివిధ రకాల డిజైన్లలో మెహందీ పెట్టుకున్నారు. విద్యార్థినీలు అంతా చుట్టూ కూర్చొని తమ చేతులకు పెట్టుకున్న మెహందీని ప్రదర్శించారు. అందరి చేతులకు ఎర్రగా పండిన మెహందీ చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ సంప్రదాయం పండుగలలో మెహందీకి చాలా ప్రాముఖ్యత ఉందన్నారు. మెహందీ ఉనికి లేకుండా ఏ పండుగ, ఆచారాలు పూర్తి కావన్నారు. వివిధ పండుగల సందర్భాల్లో ప్రదర్శించబడే భారతీయ సంప్రదాయం, ఆచారాలపై ఆసక్తిని పెంపొందించే ఉద్దేశ్యాన్ని కలిగి ఉందన్నారు. విద్యార్థినీలు వివిధ డిజైన్లలో పెట్టుకున్న మెహందీ బాగుందని, మన సంస్కృతి, సాంప్రదాయాలను గుర్తు చేసే మెహందీ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగీత, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

## దళిత బంధు నిధుల విడుదలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటి...!?

### -మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న దళిత బంధు రెండో విడత నిధుల విడుదల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన దళితులను అభివృద్ధి చెందించాలనే ఉద్దేశంతో హుజురాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసిన దళిత బంధు పథకం విజయవంతంగా కొనసాగిందని అన్నారు. నియోజకవర్గంలో సుమారు 18,021మంది దళిత కుటుంబాలు ఈ పథకానికి అర్హులయ్యారు. ఈ కుటుంబాలకు గత ప్రభుత్వంలో దళిత బంధు మొదటి విడతగా ఒక్కొక్కరికి సుమారు 5 లక్షల రూపాయలు మొదటి విడతగా ఇవ్వడం జరిగిందని అన్నారు. 2023 అక్టోబర్ నెలలో అసెంబ్లీ ఎన్నికలు రావడం ద్వారా ఈ పథకానికి సంబంధించిన రెండో విడత ఎలక్షన్ కమిషన్ ఆపివేయడం జరిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పది లక్షలను 12 లక్షలు ఇస్తామని వాగ్దానం చేసిందని కానీ నియోజకవర్గంలో రెండో విడత ఇంకా కొంత మందికి రావాల్సి ఉందని అన్నారు. బ్యాంకులో ఆ డబ్బులు ఉన్నప్పటికీ వాటిని ఫ్రీజ్ చేయడం వల్ల దళిత బంధు లబ్ధిదారులు వినియోగించుకోలేకపోతున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం దళితుల ప్రయోజనాల కోసం ఆ నిధులను మంజూరు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల అయినప్పటికీ ఇప్పటి వరకు దళిత బంధు నిధుల విడుదల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం వెలువరించడం లేదని ఆయన అన్నారు. ఇదే విధంగా ప్రభుత్వం నాన్చివేత ధోరణి కలిగి ఉంటే దళితులతో కలిసి ఉద్యమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మోరె మధు, మంద రాజేష్, శంకర్, చంద్రమౌళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వనమహెూత్సవంలో పాల్గొన్న సీఐ మొగిలి

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్లో వనమహెూత్సవం లో భాగంగా మొక్కలు నాటిన సీఐ.మొగిలి,ఎస్సై సుధాకర్,పోలీస్ స్టేషన్ సిబ్బంది.వివిధ రకాల పండ్ల మొక్కలు, పచ్చని చెట్లను పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఖాళీ స్థలం లో నాటారు.

## కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**సూర్య ముస్తాబాద్**



కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విఫ్ అది శ్రీనివాస్ మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్ లో 76 మంది లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారాక్ చెక్కులను అది శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజక వర్గ ఇంఛార్జి కేకే మహేందర్ రెడ్డి,జడ్పీటిసి గుండం నర్సయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,మాజీ ఎంపీటీసీ గెండెల్లి శ్రీనివాస్,అన్నం రాజేందర్ రెడ్డి,ఆర్డీవో రమేష్,తహశీల్దార్ సురేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తలారి నరసింహులు,గల్ఫ్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తోట దర్మెంధర్,దొనుకుల కొండయ్య, కొప్పు రమేష్, కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భాధిత కుటుంబాలకు బిటిఆర్ పరమార్శ

**సూర్య, ఇల్లంతకుంట**



మండలం లోని రేపాక, గాలిపెల్లి, తెనుగువారిపల్లి గ్రామాల్లో ఇటీవల ఆకస్మికంగా మరణించిన కుటుంబాలను బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతి రెడ్డి శనివారం పరామర్శించి, భరోసా కల్పిస్తూ 50 కిలోల బియ్యం చొప్పున మూడు కుటుంబాలకు అందజేశాడు. తెనుగువారి పల్లి (మేళ్లచెరువు)లో మల్యాల కనుకలక్ష్మి నిరుపేద ఆయమ్మ, గాలిపెల్లిలో బైకమల్లయ్యగుండెనొప్పితో చనిపోగా, తిప్పరాపు ఈశ్వరమ్మ గుండెనొప్పితో మరణించిగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.బిటీఆర్ సేవా ప్రతినిధులు బొల్లంరాంసాగర్, కమల్లఎల్లేష్, అంతగిరిఅనిల్, గొర్లయాదగిరి, మేడుదులఅనిల్, కోలాసంతోష్, గురజాలరాజేందర్ రెడ్డి, వంచహరీష్ రెడ్డి,మల్యాలపర్శరాములు, కోమటిరెడ్డి అనిల్,దురుముట్ల మహేష్, కేశవనేని భూమేష్, దురుముట్ల చందు లున్నారు.

## సేవ చేసేందుకు లయన్స్ క్లబ్ చక్కని వేదిక

### -లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ మోర బద్రేశం

**సూర్య, రాయికల్**



నిరుపేదలకు సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ మోర బద్రేశం అన్నారు.రాయికల్ లయన్స్ క్లబ్ 12వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవం కార్యక్రమం రాయికల్ పట్టణంలోని ఆర్.ఆర్ గార్డెన్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ మోర బద్రేశం,రీజియన్ చైర్ పర్సన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి హాజరై 2024 -25 సంవత్సర నూతన అధ్యక్షులుగా మచ్చ శేఖర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,ఉపాధ్యక్షులు శ్రీనివాస్,కుర్మా సుదర్శన్ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా దాసరి గంగాధర్,బొడగం అంజిరెడ్డి,బొమ్మకంటి నవీన్,సుధవేని మురళి, కొయ్యేడి మహిపాల్ రెడ్డి,పారిపెల్లి శివ ప్రసాద్ ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత సంవత్సరం నిరుపేదల కోసం 59 సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు .సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడంలో ముందు వరుసలో ఉన్న రాయికల్ లయన్స్ క్లబ్ ఆ స్థానాన్ని సుస్థిర పరుచుకోవాలని సూచించారు.అనంతరం నూతన అధ్యక్షులు మచ్చ శేఖర్ మాట్లాడుతూ క్లబ్ సభ్యుల సహకారంతో రాయికల్ పట్టణంతోపాటు మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు, జోన్ చైర్పర్సన్ గడ్డం శంకర్ రెడ్డి, ఆడెపు మధు,గుంటుక చంద్రప్రకాశ్, ప్రవీణ్,మాజీ జోన్ చైర్పర్సన్ మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,కాటిపెల్లి రాంరెడ్డి,డాక్టర్ ఉదయ్ కుమార్,మాజీ అధ్యక్షులు ఆదిరెడ్డి,కోశాధికారి గంట్యాల ప్రవీణ్,ఎం జె ఎఫ్ సభ్యులు గంప ఆనందం,ఇందూరి గంగాధర్,క్లబ్ సభ్యులు వాసం స్వామి,వాసం ప్రసాద్,కట్కం కళ్యాణ్, కొత్తపెల్లి రంజిత్,ఆడెపు రాంప్రసాద్,నిమ్మల వెంకట్ రెడ్డి,జక్కుల చంద్రశేఖర్,ఎలిగేటి అనీల్,సామల్ల గోపాల్, బెక్కెం తిరుపతి, జిల్లాల సూర్యం రెడ్డి, సాంబారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
ఆదివారం 14 జూలై 2024



# కాంగ్రెస్ ప్రభుత్వచొరవవల్లే ఆలయాలకు నిధుల మంజూరు

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల నియోజకవర్గంలో ప్రభుత్వ చొరవ వల్లే ఆలయాలకు నిధులు మంజూరు అయ్యాయని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం పట్టణం లోని జువ్వాడి భవన్లో ఏర్పాటుచేసిన సమావే శంలో వారు మాట్లాడుతూకోరుట్ల నియోజ కవర్గం వ్యాప్తంగా కొన్ని ఆలయాల అభివృద్ధి, పలు వసతుల కల్పన గురించి టీటీడీ ఆలయం నుండి ప్రొసీడింగ్స్ రావడం జరిగింది అనివా టిలో కొన్నిటిని కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావుసంబంధిత వ్యక్తులకు అందించడం జరిగింది.దీన్ని దృష్టిలో ఉంచుకుని, విచక్షణ కోల్పోయిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ మా నాన్న టిటిడి బోర్డు మెంబర్ గ ఉన్న రెండు సంవత్సరాల క్రితం ప్రతిపాదనలు పంపడం జరిగిందని,ఇవాళ నిధులు మంజూరు కావడానికి కారణం మేమే అని డప్పు కొట్టుకోవడం ఏంటి అని, ప్రొసీడింగ్స్ పంపిణీ అంశం మీద కాంగ్రెస్ నాయకులు ఫోన్ చేశారు అంటున్నావు కదా, మీకు నిజంగా ఆలయాల మీద, ప్రజా సంక్షేమం మీద దృష్టి ఉంటే నిరుపయోగంగా ఉన్న మెట్ పల్లి,కోరుట్ల పట్టణాల్లోని టిటిడి కళ్యాణ మండపాల అభివృద్ధి ఎందుకు చేయలేదని, మీ నాన్న అసమర్థత వల్లే చక్కెర కర్మాగారం మూతపడింది అని, మీ కుటుంబంకు కమీషన్లు ఇవ్వలేక ఎన్నో పనులకు గుత్తేదారులు దొరక లేదని అంశాన్ని గుర్తు చేస్తూ



ఎద్దేవా చేశారు.ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రెస్ మీట్ లు పెట్టిన వాళ్లను చూశాం. రెండు ఏళ్ల నుంచి ప్రయత్నం చేసినా రాలేదు అని, తమ అసమర్థత గురించి ఎమ్మెల్యే సంజయ్ చెప్పుకుంటున్నారని ప్రజలు అర్థం చేసుకుంటారని అన్నారు.మా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చొరవ వల్లే ఇప్పుడు నిధులు మంజూరు అయినా విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోగలరని అన్నారు. బిఆర్ ఎస్ పాలనలో ఎన్నో పనులు శిలాఫలకాలకు మాత్రమే పరిమితం అయితే వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాలు చేసి రాష్ట్ర స్థాయిలో చర్చకు తెరిలేపి మీ తండ్రి మాజీ ఎమ్మెల్యే అసెంబ్లీలో మాకు పిండాలు పెడుతున్నారు అని వాపోయినా తర్వాత నిధులు మంజూరు అయినా విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. రాజకీయ లబ్ధి,కమీషన్ల కోసమే పనులు చేసే వాళ్లు మీరు అని, డబ్బు కోసం నీచమైన రాజకీయాలు చేసి నాడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ వేసి పార్టీ నుంచి సస్పెండ్ అయినా విషయం కోరుట్ల ప్రజలు మర్చిపోలేదని అన్నారు.2021-. 2023 మధ్యలో మీ నాన్న టి టి డి బోర్డ్ మెంబెర్ ఉన్నపుడు మీరు ఈ నిధులు ఎందుకు తెలేకపోయారు మా ప్రభుత్వం వచ్చాక ప్రత్యేక చొరవ తీసుకొని ఈ నిధులు తేవడం జరిగింది.మీరు టిటిడి బోర్డ్ మెంబెర్ ఉన్నపుడు మీకు చేతకాలేదు.ఇప్పుడు నియోజకవర్గ ఇంచార్జి జువ్వడి నర్సింగ్రావు , కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ నిధులు విడుదల చేయంచారని నాయకులు అన్నారు.గెలుపు,ఓటమి సంబంధం లేకుండాప్రజాసంక్షేమం,అభివృద్ధి కోసం పని చేసే చరిత్ర మా జువ్వాడి సోదరుల సొంతం అని అన్నారు.పనికిమాలిన మాటలు ఆపి ప్రజా సంక్షేమం కోసం పని చేయాలని కాంగ్రెస్ నాయకులు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి శంకర్, తోట గంగాధర్ మాజీ జడ్పీటీసీ, ముక్కెర లింబాద్రి బీసీ సెల్ కోరుట్ల మండల అధ్యక్షులు, కోరుట్ల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంతెన గంగనర్సయ్య, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు సుదీర్, జనార్ధన్, పుల్లూరి వెంకటేష్, లక్ష్మాన్, నరేష్, గంగాధర్,రసూల్, రాజం,నర్సయ్య, అజయ్, రమేష్, వెంకటి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవరత్న అవార్డు అందుకున్న డాక్టర్ పేట భాస్కర్

**సూర్య -కోరుట్ల**



జాతీయ స్థాయి సామాజిక ఉద్యమ నేత తెలంగాణ ఉద్యమకారుడు కోరుట్ల పట్టణానికి చెందిన ప్రజాసంఘాల జేఏసీ,అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ జాతీయ స్పూర్తి సేవరత్న అవార్డును అందుకున్నారు.శనివారం హైదరాబాద్ సరస్వతీ పరిషత్ ఆడిటోరియంలో కనుల పండుగగా జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో అతిరథమహారధుల చేతుల మీదుగా జాతీయ స్పూర్తి సేవరత్నా అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ పేట భాస్కర్ మాట్లాడుతూ ముప్పై సంవత్సరాల ప్రజాఉద్యమాల జీవన ప్రయాణంలో మరుపురాని జ్ఞాపకంగా ఈ జాతీయ సేవరత్న అవార్డు నా గుండె అరల్లో భద్రపర్చుకుంటానని మరింత ఉత్సాహంతో ప్రజాగొంతుకగా ఉద్యమిస్తామన్నారు. స్పూర్తి సర్వీసెస్ సోసైటి ఇండియా ఎన్జీవో సంస్థ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ తో పాటు పాల్గొన్న అతిథులకు పేట భాస్కర్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్లలో మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మి పూర్ గ్రామ డబల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధి దారులు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం కలిశారు. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూం ఇండ్ల కు డ్రైనేజీ,వాటర్,కరెంట్ సదుపాయం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మౌలిక సదుపాయాల కల్పనకి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్ రావు,చెరుకు జాన్,సత్తి రెడ్డి,రాజీ రెడ్డి,చంద్ర రెడ్డి, గర్వందుల గంగన్న,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఏకకాలంలో రూ. 2 లక్షల రైతు రుణాలను మాఫీ
- పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరి సలహాలు స్వీకరిస్తాం
- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి:**



మండలం అరపెల్లి గ్రామంలో జైన సొసైటి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పా టు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘం లి. జైన, అరపెల్లి ఎరు వుల గోదామును శనివారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగానికి మేలు జరిగే విధంగా ఇక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన ఎరువుల గోదామును ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని, ఇక్కడి ప్రాంత రైతాంగానికి ఎరువుల గోదాము చాలా ఉపయోగపడుతుందని, ఎరువుల స్టాక్ కి సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం త్వరలోనే 2 లక్షల రైతు రుణాలను ఏకకాలంలో మాఫి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల వడ్ల కొనుగోలు కూడా ఎటువంటి కటింగ్ లేకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా పూర్తి చేయడం జరిగిందని అన్నారు .గత ప్రభుత్వం చేసిన పొరపాట్లు ఇప్పుడు జరగకుండా పరిపాలన కొనసాగిస్తామని తెలిపారు. రైతులకు మేలు జరిగే విషయంలో పార్టీలకతీతంగా ఎవ్వరూ ఎటువంటి సూచనలు, సలహాలు ఇచ్చిన స్వీకరిస్తామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుంట సుధాకర్, భూమేష్, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జగన్నాథ స్వామి రథోత్సవ కార్యక్రమం

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలో ఇస్కాన్ ఆధ్వ ర్యంలో జగన్నాథ స్వామి రథోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా రాయికల్ పట్టణంలోని పలు వీధుల గుండా జగన్నాథ స్వామి రథోత్సవం కన్నుల పండుగ సాగగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మీ దగ్గర గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీ పూర్ గ్రామానికి చెందిన గడ్డం గంగారెడ్డి మోకాలు కీలు సమస్యతో బాధపడుతూ,ఆర్థికంగా శస్త్ర చికిత్స చేసుకొనే స్తోమత లేక పోవడం తో, సమస్యను స్థానిక నాయకులు జగి త్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం ద్వారా 80 వేల రూపాయల విలువ గల ఎల్ఓసిని ఎమ్మెల్యే క్వార్టర్లో వారి కుమారుడు నరేష్ కు శనివారం అంద జేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్ రావు, చెరుకు జాన్, సత్తిరెడ్డి ,ఏలేటి రాజిరెడ్డి, చంద్రారెడ్డి గర్వందుల గంగన్న, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆకస్మిక తనిఖీ

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని నాచుపల్లి ఆయు ష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాన్ని శని వారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రంలో జరుగుతున్న చిన్నపిల్లల టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. పిల్లలకు ఇస్తున్న టీకాల గురించి ఏఎన్ఎం లకు తగు సూచనలు చేశారు. టీకాలు ఇచ్చే సమయంలో తీసుకునే జాగ్రత్తల గురించి వివరించారు. అక్కడి రిజిస్టర్లను రికార్డులను పరిశీలించారు.అక్కడి నుండి కొండాపూర్ సబ్ సెంటర్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న ఫీవర్ డెంగ్యూ సర్వే డ్రైడేను పరిశీలించారు. ఆశాలకు సూచనలిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని జ్వరం ఉన్నవారికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలని, ఇళ్లలోని తొట్టిలు కూలర్ డబ్బాలు ప్లాస్టిక్ డబ్బాలలో నిలువ ఉన్న నీటిని దోమలు వృద్ధి చెందకుండా పారపోయవలెనని చెప్పారు. అక్కడే జరుగుతున్న చిన్నపిల్లల టీకాల కార్యక్రమానికి వెళ్లి పిల్లలకు ఇచ్చే టీకాలు డ్యూలిస్టు అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి డిస్పెన్సరీ ల్యాబ్ లను పరిశీలించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండి అందరికీ అందుబాటులో ఉండాలని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ తో పాటు సిహెచ్ఓ రాజశేఖర్, హెచ్ఈఓ సాగర్ రావు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు అశోక్, స్వప్న, బాపురావు, ఉదయశ్రీ, భవాని లను పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కోదండపాణి, ఉపాధ్యాయుడు కోల రమేష్,నాయకులు సున్నం సత్యం, గుమ్మల రమేష్, నాంపల్లి వెంకటాద్రి, బుర్రి ముత్యం, రాధారపు దేవదాస్, తరి రామానుజం, పాఠశాల కమిటీ చైర్మన్ రాధరపు పద్మ విధ్యర్దులు తదితరులు పాల్గొన్నారు.

## మురళి కుటుంబాన్ని పరామర్శించిన కృష్ణారావు

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణం లోని అంబేద్కర్ నగర్ ప్రాంతానికి చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ సీనియర్ నాయకులు పొట్ట మురళి అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఈయన మృతి వార్తను తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆయన నివాసానికి వచ్చి ఆయనకు ఘన నివాళులర్పించారు. సంఘానికి ఆయన చేసిన సేవలనుకొనియాడారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఆయన వెంట ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, మగ్గిడి వెంకట నరసయ్య ,3 వ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, సంఘ నాయకులు పసుల కృష్ణ ప్రసాద్, సామాన్ల వేణుగోపాల్, పసుల చిన్నయ్య, ఉయ్యాల శేఖర్, పొట్ట సురేందర్, అంబేద్కర్ సంఘ నాయకుడు తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలి..!

## -జిల్లా వ్యవసాయ, మండల ప్రత్యేకఅధికారి దోమ ఆదిరెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని అన్నీ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని మండల, గ్రామ స్థాయి అధికారులకు సూచించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి తెలిపారు. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో శనివారం జూలపల్లి గ్రామంలో పారిశుధ్య నిర్వాహణ పై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయి అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు పారిశుధ్య నిర్వాహణ తీరు పట్ల అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైపాడ్ వంటి వ్యాద్దుల బారిన పడకుండా ఉండాలంటే ఇంటి యజమానులు ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో మురికి కాలువల్లో పూడికతీత చేపట్టి బ్లీచింగ్ పౌడర్ చెల్లించాలని, తాగునీటి ట్యాంకుల్లో క్లోరోనేషన్ చేయాలని, పిచ్చి మొక్కలు తొలిగించాలని గ్రామ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో గల వివిధ పాత్రల్లో వర్షపు నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెంది వ్యాదుల బారిన పడే అవకాశాలు ఉన్నాయని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఇంటి యజమానులు చూసుకోవాలని సూచించారు. పారిశుధ్య నిర్వాహణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలో ప్రభుత్వం నిర్వహిస్తున్న వన మహెూత్సవం కార్యక్రమంలో గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడివో శేషయ్య సూరి, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, కారోబార్ బర్ల భూమయ్య, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్దే పెద్దపల్లి ఎమ్మెల్యే లక్ష్యం

## -మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పనిచేస్తున్నారని కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్ పేర్కొన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ నుండి పొత్కపల్లి కి వెళ్లే రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సీట్లు పంచుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో హుస్సేన్ మియా వాగు కు వెళ్లే రహదారి నిర్మాణ మరమ్మతుల పనులను మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాల్వ శ్రీరాంపూర్ నుంచి ఓదెల మండలం పొత్కపెల్లి రహదారి అధ్వానంగా తయారై ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయంపై ఎమ్మెల్యే విజయ రమణారావు స్పందించి డబుల్ రోడ్డు నిర్మాణమునకు సిఆర్ఎఫ్ నిధుల నుంచి రూ 25 కోట్లు మంజూరు చేయించారన్నారు. అదేవిధంగా కాల్వ శ్రీరాంపూర్ వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో మండల కేంద్రంలో మంచినీటి బావికి వెళ్లే హుస్సేన్ మియా వాగు రహదారి మరమ్మతులకు ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు.ఎమ్మెల్యేగా ఎన్నికైన అనతి కాలంలోనే గ్రామ గ్రామాన సిసి రోడ్లు వేయడం జరిగిందన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అధిక నిధులు తీసుకొస్తున్న ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, నాయకులు బంగారు రమేష్, అల్లం దేవేందర్, మాదాసు సతీష్, పోషాల సదానందం, అటికం శంకర్ గౌడ్, రావి సదానందం,సబ్బని రాజమల్లు, గోలి సుధాకర్, శివరామకృష్ణ, గాజుల మోహన్, పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై పోలీసుల దాడి

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ రహస్య ప్రాంతంలో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్న శిబిరంపై ఇక్కడి కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి ఏడుగురిని పట్టుకున్నారు. పోలీసులను చూసి మరో ఇద్దరు పారిపోగా పట్టుబడిన వారి వద్ద నుండి రూ.17,200 నగదు, 4 మొబైల్ ఫోన్లు, 2 బైక్‌లు, 1 ఆటో ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం రామగుండం పోలీస్ స్టేషన్ లో వారిని అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. పట్టుబడిన వారిలో గోదావరిఖని పట్టణం అశోక్ నగర్ కు చెందిన ఎండి.బషీర్, అంతర్గాం కు చెందిన ఆల్లకుంట రమేష్, ఎన్టీపీసీ కి చెందిన శ్రీనివాస్, పి.నారాయణ, దుస్సా నరేష్, చింతమణి కాంత, తమ్మిశెట్టి మహేష్ ఉండగా పరారీలో అంతర్గాం కు చెందిన ధరంగుల రవి, రామగుండం కు చెందిన నరేష్ ఉన్నారు.

# శానిటేషన్ పై అశ్రద్ద చేయవద్దు

## -పెద్దపల్లి జడ్పీ సీఈఓ నరేందర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామాలలో శానీటేషన్ పై శ్రద్ధ చేయవద్దని పెద్దపల్లి జిల్లా పరిషత్ సీఈవో కాకరాల నరేందర్ అన్నారు. శనివారం రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో ఆయన పర్యటించారు. జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ఆదేశాలతో స్పెషల్ డ్రైవ్ జిల్లాలో నడుస్తుందని అన్నారు. పారిశుధ్యం పై ప్రతి గ్రామంలో అవగాహన పెంచాలని అధికారులకు, పంచాయతీ సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి విషజ్వరాలు రాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. వర్షాకాలం కావడంతో ఇంటి పరిసరాలలోని ప్లాస్టిక్ బాటిల్స్ లో, పాత టైర్లలో, ఇతర సామాగ్రిలో వర్షపు నీరు నిలవడంతో దోమలు పెరుగుతాయని, దీంతో విష జ్వరాలు వస్తాయని అన్నారు. ఇంటి చుట్టూ ఉన్న వీటన్నింటి లోని నీరును పారబోయాలని ఆయన కోరారు. గ్రామాలలో పంచాయతీ సిబ్బంది మురికికాల్వలను శుభ్రం చేయాలని ఆదేశించారు. గ్రామంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామస్థాయి సిబ్బంది అయినా ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వివోఏ మహిళలు ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ బీ. శైలజ రాణి, రామగిరి డా. ప్రదీప్, సెక్రటరీ పూరెల్లి ఆకాష్ పాల్గొన్నారు.

# మెటుపల్లి సీఐకి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



జగిత్యాల జిల్లా మెటుపల్లి సీఐ గా విధులలో చేరిన ఏ.నిరంజన్ రెడ్డిని సీనియర్ జర్నలిస్టు పీవీరావు, చిందం రమేష్ లు మర్యాద పూర్వకంగా కలిశారు.శాలువతో ఆయనను సన్మానించారు.

# వ్యవసాయ భూములకు వెళ్ళే దారిని పరిరక్షించాలి

## -బ్రాహ్మణపల్లి గ్రామస్థుల వినతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



వ్యవసాయ భూములకు వెళ్లేందుకు పురాతన కాలం నుండి ఉన్న దారిని పరిరక్షించాలని పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామస్థులు కోరారు. ఈ మేరకు శనివారం అదనపు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం పెద్దపల్లి తహసీల్దార్ రాజ్ కుమార్ కు సమస్యను వివరించి పిర్యాదు చేశారు. సర్వే ప్రకారం దారి తనకే చెందుతుందని గ్రామానికి చెందిన పిడుగు లింగయ్య దున్ని నాటు వేశాడని అధికారులకు మొరపెట్టుకున్నారు. దారి దున్నడంతో ప్రస్తుతం వ్యవసాయ పనులకు పంట పొలాలకు వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్నామని అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో గ్రామస్థులు గాండ్ల మల్లేశం, బొల్లం తిరుపతి, దామెరకొండ మల్లయ్య, తోట కాంతయ్య, ఓదెల రాజు, మ్యాకల రాజయ్య, గురిజాల లక్ష్మయ్య, తిరుమలేశ్, గాండ్ల సదయ్య, నరేందర్, గురిజాల రాజు, వెంకటేశం, వెంకన్న, జంగిలి రాజేశం, మహేందర్, నర్సింగం, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అర్చకుల బదిలీలు సబబుకాదు

## -టిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర కోశాధికారి డా.సముద్రాల

**సూర్య, సెంటినరీ కాలనీ**



అర్చకులకు బదిలీ అనే విషయం అంతా సులువైన సహేతుకమైన విధానం కాదని టిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర కోశాధికారి డా.సముద్రాల విజయసారథి ఒక ప్రకటనలో తెలిపారు. అర్చకుడిని కూడా ఉద్యోగిలా ట్రీట్ చేస్తున్నారని, ఉద్యోగికి, అర్చకుడికి ఉన్న వ్యత్యాసం ముందుగా అందరూ గుర్తించాలని అన్నారు. ఇలా చేసుకుంటూ పోతే కొత్త వారికి అవకాశం వస్తుందని కొందరి భావన అయినప్పటికీ ఇది సబబు కాదని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల విజయసారథి ప్రభుత్వాన్ని కోరారు. అర్చకులు, దేవాలయాలు ఏర్పడ్డ తర్వాతనే ఈ దేవాదాయ శాఖ ఏర్పడింది. కానీ ఈ శాఖ ద్వారా అర్చకుడు కాదని అన్నారు.కొన్ని యేండ్ల తపఃశక్తి ధారపోసి భగవంతునితో ఏర్పడ్డ బంధం విడదీయరానిది. కాబట్టి రిలీజియస్ స్టాఫ్ గా ఉన్న వీరికి ఈ బదిలీలు వర్తించవద్దని కోరారు.ముందుగా అర్చకులు అందరూ కలసి పెద్దలకు వివరించి దీనిని రద్దు చేయించే దిశగా ఒకే నిర్ణయం తీసుకోవాలి. అలా కాదు జిఐఎ తిసుకుంటున్నారు కాబట్టి అర్చకులు కూడా ఉద్యోగస్తుడే అంటే అది ఒప్పుకోదగ్గ విషయం కాదని అన్నారు. ఒక అర్చకునికి భగవంతుడికి ఏర్పడ్డ అవినాభావ సంబంధం బాహ్య సమాజమునకు తెలియకపోవచ్చుకానీ అది చాలా బలమైనదని , ఇది ఇంత వరకు ఎక్కడా జరుగలేదని అన్నారు. వారిని అక్కడనే కొనసాగించటం సబబు అని తెలిపారు.

# గోరింటాకు పండుగ

**సూర్య-గోదావరిఖని**



తెలంగాణలో బోనాల పండుగకు ఆషాడ మాసం పర్యాయపదమైనప్పటికీ, మహిళలు గోరింటాకు పండుగను సైతం ఆహ్లాదంగా జరుపుకోవడం గత కొంతకాలంగా ఆనవాయితీగావస్తుంది. ఇందులో భాగంగా శనివారం పట్టణంలోని 25వ డివిజన్ ఆర్టీసీ కాలనీలోని మహిళలు గుజ్జుల సుమలత ఆధ్వర్యంలో ఆషాడ మాసం గోరింటాకు వేడుకలను మహిళలు వైభవంగా జరుపుకోవడం కనిపించింది. డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలతరాజు పాల్గొని ఆషాఢ మాసం ప్రత్యేకతను వివరించారు. హిందూ సనాతన ధర్మంలో ఆరోగ్యం, ఆనందం, సౌఖ్యం కోసం కొన్ని పద్ధతులను మనిషి తన జీవన విధానంలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని చెప్పుకొచ్చారు. ఇలాంటి వాటిల్లో కుంకుమ తిలకం ధరించడం, విభూదిధారణ, గంధ ధారణ, కాటుక పెట్టుకోవడం, గోరింటాకు పెట్టుకోవడం లాంటివి వస్తాయని, ఆయుర్వేదం ప్రకారం గోరింటాకు పెట్టుకోవడం వల్ల ఒంట్లో ఉన్నటువంటి ఉష్ణాన్ని తగ్గించి ఆరోగ్యము, శారీరక కళ ఏర్పడుతాయని కార్పొరేటర్ సుమలత రాజు వివరించారు. ఈ సందర్భంగా మహిళలు అందంగా రూపొందించిన గోరింట నమూనాలతో తమ చేతులను అలంకరించుకుని, గోరింట గొప్ప ఎరుపు రంగులో పండడంతో అదృష్టంగా భావించడం కనిపించింది. ఈ సందర్భంగా ఆటపాటలతో కాసేపు ఆనందంగా గడిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ లోని ఆర్టీసీ కాలనీ మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

# దున్నేవారికే రైతు భరోసా....

## -కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి.. -హాజరైన ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య గంభీరావుపేట**

దున్నేవారికే రైతు భరోసా అని , పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని దత్తసాయి పంక్షన్ హాలులో కళ్యాణ లక్ష్మి 106, షాదీ ముబారక్ 07 చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామన్నారు. రైతు భరోసా కోసంప్రజా భిప్రాయ సేకరణ చేస్తున్నామని,గతంలో మాదిరిగా కాకుండా ప్రజల అభిప్రాయం సేకరించి దున్నేవారికి రైతు భరోసా అందించాలని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రైతులను రాజులను చేయడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని రాబోయే రోజుల్లో కళ్యాణ



లక్ష్మి చెక్కుతోపాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. పెన్షన్ పెంపు కూడా త్వరలోనే చేసి లబ్ధిదారులకు అందిస్తామని భరోసా ఇచ్చారు. కొత్తగా ప్రభుత్వంలోకి వచ్చాం ఇప్పుడిప్పుడే కుదురుకుంటున్నాం ఇచ్చిన హామీలు తొందరలోనే నెరవేరుస్తాం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని, 9వ ప్యాకేజీ పనులను పూర్తి చేసి ఎగువ మానేర్ కు గోదావరి జలాలు తీసుకువస్తామని పనులపై చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

**-రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆది శ్రీనివాస్**

గంభీరావుపేట మండల కేంద్రంలోని అతి పురాతన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకుని స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అఖండ నంద దీపాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ తహసిల్దార్ భూపతి సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు హమీద్ మాజీ సర్పంచ్ శ్రీధర్ పంతులు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి పట్టణ అధ్యక్షుడు పాపగారి రాజు రామచంద్రారెడ్డి ఎడబోయిన ప్రభాకర్ లతో పాటు పాలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి....యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దు...

## -చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు

**సూర్య కోనరావుపేట**

సైబర్ నేరాలపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ, డయల్ 100 పై అవగాహన కలిగి ఉండాలని సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాత్రి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. సోషల్ ,ఓటిపి ప్రాడ్స్,సైబర్ నేరాలపై 1930 టోల్ ప్రి నెంబర్ గురించి అవగాహన కల్పించారు. అలాగే పొక్సో,ఆన్లైన్ మోసాలు,రోడ్ సేఫ్టీ మాదకద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలపై ప్రజలకు,యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐమాట్లాడుతూ...



.ఏదైనా సమస్యకు పోలీసుల సాయం పొందాల్సి వస్తే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఎస్ఎంఎస్, ఈ మెయిల్స్ వాట్సాప్ లో వచ్చే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుపై , ఉపయోగాలపై అవగాహన కల్పించారు.మైనర్లకు వాహనాలను ఇవ్వొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, పోలీస్ శాఖ సిబ్బంది, గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**-ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి**

-ఎస్సై ఆంజనేయులు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎస్ఐ ఆంజనేయులు అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో వన మహోత్స వంలో భాగంగా సిబ్బందితో కలిసి 300 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని అది అందరి బాధ్యత అని అన్నారు.

## సుందరం ఫౌండేషన్ సంస్థ ద్వారా పలు పేద కుటుంబాలకు సహాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలం లోని స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని రామ్ నగర్ కు చెందిన మట్ట గోపాల్(45), పెంచికల్ పేట గ్రామపంచాయితీ పరిది లోని ఓల్డ్ ఎస్సీ కాలనీకి సంబందించిన ఇరుగురాల లక్ష్మి(41) ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించిన విషయం తెలిసిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ ద్వారా శనివారం ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం చొప్పున మొత్తం క్వింటాల్ బియ్యం వారి కుటుంబాలకు అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. అలాగే స్థానిక కమాన్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కేశవనగర్ కు చెందిన తోటపల్లి భూమయ్య(60) గొంతు కాన్సర్ తో భాధ పడుతున్న విషయం తెల్సి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారికి నెలకు సరిపడా బియ్యంతో పాటు కిరాణా సామన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సభ్యులు మాజీ వార్డ్ మెంబెర్ జంగపల్లి లక్ష్మణ్, గెల్లు లింగయ్య, చెన్నోజు చంద్రశేఖర్, కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్ తో పాటు జంగపల్లి శ్రీను, జంగపల్లి శ్రీను, జంగపల్లి రవి, జంగపల్లి తిరుపతి, కర్ణం సంతోష్, నీలి రాజయ్య, మట్ట నర్సయ్య, గర్రెపల్లి వెంకన్న, సాంబమూర్తి మరియు కుటుంబ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని మంత్రిదుద్దిల్ల శ్రీధర్ బాబు ని లద్నాపూర్ భూ నిర్వాసితులు కోరారు. హైదరాబాద్ లో ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో దుదిల్ల శ్రీధర్ బాబు ని లద్నాపూర్ భూ నిర్వాసితులు మర్యాదపూర్వకంగా కలిశారు. లద్నాపూర్ భూనిర్వాసితులు గ్రామంలో మిగిలి ఉన్న 283 ఆర్ అండ్ అర్ ప్యాకేజీ సమస్యల గురించి మంత్రి కి వివరించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ త్వరలో సింగరేణి ఛైర్మెన్ , మేనేజింగ్ డైరెక్టర్ (ఐఆర్ ఎస్) నేనావత్ బలరాం నాయక్ తొ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి భూ నిర్వాసితుల సమస్యలపై పరిష్కారం చేస్తాను అని హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో లద్నాపూర్ భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## మోయ తుమ్మెద వాగులో ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలి

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు సుంకరి సంపత్**

**సూర్య, తిమ్మాపూర్**



రేణిగుంట గ్రామంలోని మరో తుమ్మెద వాగులో తీస్తున్న ఇసుక తమకాలను వెంటనే నిలిపివేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాగులో ఇప్పటికే నేను అరగంటకు పోయి భూగర్భ జలాలు దెబ్బతింటున్నాయని అన్నారు.వాగు పై ఆధారపడి సాగు చేస్తున్న ఆయకట్టు మొత్తం పంటలు కు నీరు లేక రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అందుకే ఇప్పుడు తీస్తున్న ఇసకత్వం తవ్వకాలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తమ ఆదాయాన్ని పెంచుకోవడం లక్ష్యంతో వ్యాపారులకు కాంట్రాక్టర్లకు లాభాలు చేకూర్చే విధంగా రైతాంగానికి నష్టం చేకూర్చే ఈ ఇసుక తవ్వకాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రేణిగుంట గ్రామంలోని రైతాంగం తవ్వకాలను ప్రత్యక్షంగా అడ్డుకోవడం జరిగింది వారి పోరడానికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ప్రభుత్వం ఈ తవ్వకాలను విరమించుకోకుంటే రైతుల పక్షాన ప్రజలందరినీ ఐక్యం చేసి ప్రజా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నూతంగి శంకర్ మండల కమిటీ సభ్యులు కసాడి పవన్, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సెంటినరీ కాలనీలో వాహనాల తనిఖీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీలో శనివారం రామగిరి ఎస్సై కె.సందీప్ ఆధ్వర్యంలో భారీగా వాహనాలను తనిఖీ చేశారు. పెద్దపల్లి మంథని ప్రధాన రహదారిపై ఈ వాహనాలను తనిఖీ చేశారు. మద్యం తాగిన వారినీ పరీక్షించి వారికి జరిమానాలు విధించారు. అలాగే పెండింగ్ చాలాన్లు ఉన్న వాహనాలను ఆపి చాలాన్లు కట్టాలని వారికి తెలియజేశారు. వాహనాల తనిఖీలు హెడ్ కానిస్టేబుళ్లు లకన్ రాంబాబు, చంద్రమౌళి, అశోక్ తో పాటు రవి పాల్గొన్నారు. అలాగే కమాన్ పూర్ ఆదివారహస్వామి గేటు వద్ద రెడ్ కానిస్టేబుల్ బాపన్న ఖలీల్ తో పాటు రమేష్ లు వాహనాలను తనిఖీ చేశారు.

## కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**సూర్య -కోరుట్ల**



పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కార్మిక నేత సుతారి రాములు, బాలరాజులు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం పట్టణంలోనిసి ప్రభాకర్ భవన్లో శనివారం జరిగింది.ఈ సమావేశంలో నేతలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు బీడీ కార్మికులకు అనేక వాగ్దానాలు చేశారని వాటిని అమలు చేయాలన్నారు.ఈపీఎఫ్ ఉన్న బీడీ కార్మికులు రాజీనామా అనంతరం పదవి విరమణ తర్వాతపొందే పెన్షన్ వెంటనే 5000 రూపాయలు పెంచాలని ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కిందఇల్లు నిర్మించి ఇవ్వాలని, బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు సంక్షేమ దావకన ద్వారా ఉచిత వైద్య సౌకర్యంతో పాటు సంక్షేమ పథకాలు అందించాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలు జిఓ లను ఇవ్వాలని26 రోజుల పని కల్పించాలని కోరారు.ఈ సమస్యలపై ఈనెల 24 నుండి జరిగే బడ్జెట్ సమావేశాలలో చలో అసెంబ్లీకి కార్మికులను తరలిస్తామన్నారు. సమావేశానికి ముందు బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సామల మల్లేశం మృతి పట్ల సంతాప సభ జరిపి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సమావేశంలో బీడీ వర్కర్స్ ఫెడరేషన్ నేతలు భోగ గోవర్ధన్ , ఎండిముక్రం, ఎండిమౌలానా ,కదారి రాములు ,కొక్కుల శాంత , కేవీ అనసూయ, రంగారెడ్డి ,కే లక్ష్మణ్ , అజ్జ వేణు ,భాను ప్రసాద్ ,ఎస్ దేవదాస్ ,ఎన్నం రాధకే గోదావరి తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య

**సూర్య ముస్తాబాద్**



గంభీరావుపేట మండలము లింగన్న పేట గ్రామానికి చెందిన తుడుము శ్రీనాథ్ (24)అనునతడు ప్రేమ విపలమైనదని పురుగుల మందు సేవించి చికిత్స కోసం గాంధీ ఆసుపత్రి తీసుకెళ్లగా ,చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడని మృతుని పెద్ద నాన్న కొడుకు తుడుము మహేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు ముస్తాబాద్ ఎస్సై శేకర్ రెడ్డి తెలిపారు.

## స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కు సన్మానం

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డి పదవి బాధ్యతలు శని వారం స్వీకరిస్తున్న సందర్భంగా హుజురాబాద్ పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్ ఘనంగా సన్మానించారు. ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు.

## రేషన్ బియ్యం పట్టివేత.... కేసు నమోదు

**సూర్య, వీణవంక**



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం మార్కండేయ కాలనికి చెందిన చింతల కిరణ్ వీణవంక మండలం లోని పలు గ్రామాల్లో రేషన్ బియ్యంను కొనుగోలు చేసుకొని తన ఆటో ట్రాలీ లో తరలిస్తుండగా అటు వైపు గస్తీ కి వెళ్ళిన పోలీసులకు ఆటో ట్రాలీ మామి డాలపల్లి వద్ద ఎదురు కావడంతో ఏమిటని ప్రశ్నించిన పోలీసులకు రేషన్ బియ్యం ను కొనుగోలు చేసుకొని సుల్తానాబాద్ కు తీసుకపోతున్నానని చెప్పడంతో వాహనంతో పాటు వ్యక్తిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి శనివారం తెలిపారు.

## యువత మార్పుకోసం కృషి చేస్తున్న కనపర్తి సేవలు అభినందనీయం

**-జె.ఎస్.ఎస్. యూనియన్ వేములవాడ ప్రెస్ క్లబ్ ప్రధానకార్యదర్శి గజ్జెల శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ టౌన్**

కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ జానపద కళాకారులు,నేపధ్య గాయకులు,లఘు చిత్రాల నిర్మాత, శ్రీనివాస్ టాకీస్ యూట్యూబ్ ఛానెల్ రూపకర్త కనపర్తి శ్రీనివాస్ రాష్ట్రంలో విపరీతంగా పెరిగిపోతున్న డ్రగ్స్, మాదకద్రవ్యాలు,మత్తు పదార్థాలకు బానిసై వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న తరుణంలో యువతలో మార్పు దిశగా, సామాజిక స్పృహ కలిగిన బాధ్యత వ్యక్తిగా,యువతను ఆలోచింపజేసే విధంగా అద్భుతంగా,ఉత్తమ లఘు చిత్రాలను నిర్మించి యువతలో డ్రగ్స్ మాఫియా ను నిరోధించేందుకు తన వంతుగా నిస్వార్థంగా, సంపూర్ణంగా కృషి చేస్తున్నారని జర్నలిస్టుల సంక్షేమ సంఘం వేములవాడ ప్రెస్ క్లబ్ ప్రధానకార్యదర్శి గజ్జెల శ్రీనివాస్ ఆయనను అభినందిస్తూ,ఇదే స్ఫూర్తితో మున్ముందు మరిన్ని సామాజిక మార్పుకోసం ఉత్తమ లఘు చిత్రాలను నిర్మించాలని ఆకాంక్షించారు.



# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 14 జూలై 2024



## భావితరాలలకు విలువైన ఇచ్చే ఆస్థి కాలుష్యరహిత సమాజ నిర్మాణమే

### -మానకొండూరు ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ లు

### -ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీలు

**సూర్య, ఇల్లంతకుంట.**

ప్రభుత్వం చేపట్టిన 75 వ వనమహోత్సవం లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచడం ప్రభుత్వ బాధ్యతే అని కాకుండా సామాజిక బాధ్యతగా చూస్తేనే భావితరాలకు మంచి కాలుష్య రహిత సమాజాన్ని నిర్మిద్దామని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపెల్లి సత్యనారాయణ,రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు అన్నారు. శని వారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలోప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిలుగా మానకొండూర్ ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ లు హాజరై మొక్కలను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లోవారు మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షణ బాధ్యతతీసుకుంటేనే పెద్దవిగా పెరిగి మనుషుల ద్వారా వేలువడే కార్బండాక్సైడ్ను పీల్చుకొని ఆక్సీజన్ అందిస్తుందని తెలిపారు. భూమండలం



పై పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రాణవాయువు ఆక్సీజన్ శాతాన్ని పెంచుతుం దని, వర్షాలు పడేందుకు విపత్తుల సమయం లో చెట్లు ఎంతగానో పయోగపడుతయన్నారు.మానవ జీవన విధానం లో చెట్ల పాత్ర ఎంతో ముడి వుందని, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయటం గురించి మొక్కలు నాటేలా భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ చెట్లను మానవాళి అవసరాల కోసం నరికివీయడం అందుకు అనుగుణంగా మొక్కల పెంపకం చేపట్టక పోవడం కారణంగా ఈ రకమైన పరిస్థితులు ఏర్పాడుతున్నాయన్నారు. మొక్కలు మానవ జీవ కోటికి ప్రాణధార మన్నారు.జిల్లా లో పోలీస్ స్టేషన్ ఆవరణలో 5 వేల మొక్కలను హోం గార్డు స్థాయి నుండీ ఉన్నత స్థాయి అధికారుల వరకు నాటి సంరక్షణ బాధ్యతే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆధనపు జిల్లా ఎస్పీ చంద్రయ్య,డి ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల రూరల్ సిఐ మోగిలి,ఎస్సై శ్రీకాంత్ గౌడ్, ఎంపిడిఓ శ్రీనివాస మూర్తి, వివిధ శాఖ ల అధికారులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపెల్లి రాఘవరెడ్డి, నాయకులు పసుల వెంకటి, అంతగిరి వినయ్ కుమార్,మాజీ ఎంపిపి ఐలయ్య యాదవ్,మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాళు అయ్యన్నగారి సత్యరెడ్డి, జ్యోతి,తదితరులు వున్నారు.

## చెక్కుల పేరుతో పైసల "దందా"..

### -కాంగ్రెస్ నాయకుడి చేతి వాటం...

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. పైసల దందాకు తెరలేపిన కాంగ్రెస్ నాయకుని చేతివాటంపై చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మొరపెట్టుకున్న బాధితురాలు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం ఇందిరమ్మ కాలనీకి చెందిన కాంచన చంద్రకళ అనే మహిళా తన కూతురుకు 18 నెలల క్రితం వివాహం చేసినానని, ప్రభుత్వం అందించే కళ్యాణ లక్ష్మి పథకం వర్తింపు కోసం ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడైన గడ్డం మధుకర్ ను ఆశ్రయించా నని, అప్పుడు ఆ నాయకుడు కల్యాణ లక్ష్మి చెక్కు నీకు వర్తింప చేస్తానని కొన్ని ఖర్చులు ఉంటాయ ని ఆమె వద్ద నుండి 7000 రూపాయలు వసూలు చేశాడు.కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉందని తెలుసుకొని ఆశగా తనకు చెక్కు అందుతుందని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరైన చెక్కుల పంపిణీ కార్యక్రమం కార్యక్రమం కు వచ్చానని తెలిపింది,తీరా లబ్ధిదారుల జాబితాలో తన పేరు లేకపోవడంతో సదరు నాయకుని పై ఆగ్రహం వ్యక్తం చేసింది.ఈ విషయం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు తెలియడంతో గడ్డం మధుకర్ ను పిలిచి మందలించి వెంటనే దీనిపై వివరణ ఇవ్వాలని,అలాగే అక్కడ ఉన్న ఆర్డీవో రమేష్ కు ఈ విషయంపై విచారణ చేసి నివేదిక అందించాలని ఆదేశించారు.

## జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీని కలిసిన మాజీ సర్పంచులు

**సూర్య బోయినపల్లి**



రాజన్నసిరిసిల్ల జిల్లా నూతన ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన బోయిన్పల్లి మండల మాజీ సర్పంచులు, నాయకులు ఆమెకు పూల బొకె అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు , నాయకులు అక్కెనపల్లి కరుణాకర్ , శంకరయ్య , బూర్గుల నందయ్య, చిందం రమేష్ , కన్నం మధు, రంగి తిరుపతి లు పాల్గొన్నారు.

## గత 20 రోజులుగా కొనసాగుతున్న అన్నదానసేవలు

### -అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవా సంస్థ

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో శనివారం అన్నపూర్ణ స్వచ్ఛంద సేవాసంస్థ అధ్వర్యంలో గత 20 రోజులుగా నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం అన్నదానం సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ, కూరగాయల శన్ రాయ్ మౌర్యలు అందించిన సహకారంతో ఆలయ ఆవరణలో అన్నార్థులకు,యాచకులకు, పేదలకు,భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్టు సభ్యులు తోట శ్రీకాంత్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం జరిపించే అన్నదాన కార్యక్రమాన్ని ఇంకా అభివృద్ధి చేయుటకు, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలని, దాతలు ఎవరైనా ఉంటే ట్రస్టు నెంబర్ 8919376459 ను సంప్రదించాల్సిం దిగా కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎద్దండి రాజు, గుమ్మడి కుమార్,తోట రాము, తోట రాజేష్,వేముల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దలింగాపూర్ యువకుడు సిఏ లో ఉత్తీర్ణత

### -మాజీ సర్పంచ్ సన్మానం

**సూర్య, ఇల్లంతకుంట**



మండలం లోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన రైతు బిడ్డ చెలిమెల నర్సింహారెడ్డి – దేవేంద్ర కుమారుడు చెలిమల జనార్దన్ రెడ్డి సి ఏ (చార్ట్ ర్డ్ అకౌంట్ )లో ఉత్తీరణ సాదించాడు.ఈ సందర్భంగా శనివారం పెద్దలింగా పూర్ తాజా మాజీ సర్పంచ్ గొడిశెల జితెందర్ గౌడ్ చెలిమెల జనార్దన్ రెడ్డి ని అభినందించి సన్మానించినాడు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో మొట్టమొదటి సారిగా సిఏ లో జనార్దన్ రెడ్డి ఉత్తీర్ణత,ఓ రైతు బిడ్డ ఓ విద్యావంతుడు కావడం కన్న తల్లింతండ్రులకు గ్రామానికి గర్వకారణమన్నారు.జనార్దన్ రెడ్డి ఇంకా ఉన్నత శిఖరాలు అవరోదించి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు సంపాదించి ఉన్నతస్తాయిలో ఉండాలని కోరారు.ఆయన తో పలువురు గ్రామస్థులు,యువకులు వున్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### -ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డితో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...సబ్బండ వర్గాల అభ్యున్నతికి సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన వెల్లడించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విదంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ నీ ఐదు లక్షల నుండి పది లక్షల వరకు పెంచి నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందజేయడానికి పాటుపడుతున్నట్లు ఆయన తెలిపారు.రైతును రాజును చేయడానికి ఆగష్టు లోపు రెండు లక్షల రుణ మాఫీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వివరించారు.200యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తూ పేదల ఇండ్లల్లో వెలుగులు నింపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.రాబోయే రోజుల్లో నిరుపేదల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి..వారి జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ అధికారి ఆర్డీఓ రమేష్, ప్యాక్స్ చైర్మన్లు భాస్కర్ గౌడ్,బండి దేవదాస్, తహసిల్దార్ వెంకటలక్ష్మి,మాజి జెడ్పీటిసి మంజుల లింగారెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము, తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్, బైరి రమేష్,జూపల్లి రాజేశ్వరరావు,నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వండి

### పోలీసులకు వినతి పత్రం అందజేసిన నేరెళ్ల బాధితుడు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన కోల హరీష్ నేరెళ్ల సంఘటనలో తమకు న్యాయం జరగలేదని అక్రమంగా తమపై దాడి చేసిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని పలు మార్లు కోర్టులు,అధికారుల చుట్టూ తిరిగిన తమకు న్యాయం జరగలేదని ఆరోపించాడు.ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని కోరుతూ నేరెళ్ల గ్రామంలో చేపట్టే రిలే నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలని పోలీసులకు కోల హరీష్ వినతి పత్రం అందజేశాడు.

## ఫైరింగ్ క్యాంప్లో సెయింట్ జార్జ్ - CBSEవిద్యార్థిని ప్రతిభ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (CBSE)లో చదువుతున్నటువంటిహన్సిత (9వ తరగతి)CATC-II ,IGC TSC అనంతపూర్ లో అత్యుత్తమమైన ప్రదర్శనముగించుకొని కాకినాడలో జరిగే TRG - I ఎంపికైంది.ఇందులో కూడా అత్యుత్తమమైన ప్రదర్శన కనబరిచి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఢిల్లీలోజరగబోయే ఎన్సిసి పరేడ్ కి ఎంపిక అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి. ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని హన్సికబహు చక్కనైన ప్రదర్శన కనబరిచి ముందుకి సాగుతుందని తను చదువులోనే కాకుండాNCCద్వారా ఫైరింగ్ లో కూడా అద్భుతమైన ప్రదర్శన కనబరుచుతుందని తదుపరివిభాగముకి ఎంపిక అవుతుందని ఆశిస్తూ, విద్యార్థులని ప్రోత్సహిస్తున్న NCCబృందాన్ని, CCsర్ రజిత ని అభినందించారు.

# సబ్బండ వర్గాల అభ్యున్నతికి సిఎం రేవంత్ రెడ్డి కృషి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ వైపు ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్రెడ్డి తో కలిసి ఆయన షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నిస్సహాయులకు సహాయం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత అన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందన్న ఆయన,ఎన్నికల్లో హామీ ఇచ్చిన విదంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామన్నారు.వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పరిధి పది లక్షల వరకు పెంచి నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందజేయడానికి కృషి చేస్తున్న మన్నారు. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్న ఆది శ్రీనివాస్,200యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తూ పేదల ఇండ్లల్లో వెలుగులు నింపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. రైతును రాజును చేయడానికి ఆగష్టు లోపు రెండు లక్షల రుణ మాఫీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని,రైతు భరోసా పై సబ్ కమిటీ ఏర్పాటు చేసి రైతుల నుండి అభిప్రాయ సేకరణలు చేస్తున్నామన్నారు.గతంలో లాగా రాళ్ళకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు, గుట్టలకు రైతుబంధు ఇవ్వకుండా కేవలం రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, జిల్లా అభివృద్ధి ఎక్కడ కూడా ఆగదన్న ఆయన ఇందిరమ్మ ఇళ్ల కింద ప్రతి నియోజకవర్గానికి 3500 ఇల్లు మంజూరు చేశామన్నారు.సిరిసిల్ల నేతన్నలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న ఆది శ్రీనివాస్, గత ప్రభుత్వలో పడ్డ బకాయిలు ఇప్పటికే విడతల వారిగా విడుదల చేశామన్నారు.సిరిసిల్ల నేతన్నల సమస్య పరిష్కారానికి ఇప్పటికే తాను స్వయంగా వెళ్లి టెక్స్టైల్ పార్క్ సందర్శించామని,నేతన్నలతో కలెక్టర్ పలు సమావేశలు నిర్వహించారన్నారు. త్వరలోనే మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు లతో నేతన్నల సమస్యల పరిష్కారానికి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ ఆయా వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అర్హతలకు అనుగుణంగా వారసులకు ఉద్యోగాలు ఇవ్వండి

## -కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



తెలంగాణ రాష్ట్రంలో 61ఏళ్లు పైబడిన 3797 మంది వి ఆర్.ఏ ల స్థానంలో దశాబ్దకాలంగా విధులు నిర్వహించిన వారి వారసుల అర్హతలు అనుగుణంగా జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినెట్ లుగా నియమించి రెగ్యులర్ స్కెల్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శనివారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రంలోని రెవెన్యూ శాఖ లో పైస్థాయి అధికారి నుండి కింది స్థాయి అధికారి వరకు అందరికి అందుబాటులో ఉండి, సేవలందించడంతోపాటు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్టం అంచనా వేసేందుకు అధికారులకు తోడుగా నిలువడమేకాకుండ, గ్రామాల్లో నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ, కార్యక్రమాలు అమలు చేయడంలో క్షేత్రస్థాయిలోని సమస్యలను సర్వే అధికారులకు సహకారం అందించడం వంటి కార్యక్రమాలతోపాటు క్షేత్రస్థాయిలోని ప్రజల సాధకబాధకాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వి ఆర్ ఏ లు ప్రజలకు అధికారులకు అనుసంధాన కర్తలుగా పని చేశారని తెలిపారు. జి ఓ 85 ప్రకారం 61ఏళ్లపైబడిన విఆర్ఏ ల స్థానంలో వారసులుగా విధులు నిర్వహిస్తున్న వారి నియామకంపై గత ప్రభుత్వం జీఓ సైతం జారీ చేసినప్పటికి అమలు చేయకపోవడంతో వి ఆర్ ఏ ల వారసులు మానసికంగా కుంగిపోతూ, వివిధ రకాల వ్యాధులన బారినపడి ఇప్పటికే 17మంది వి ఆర్ ఏ లు మృతిచెందారని పేర్కొన్నారు. వారసులుగా వి ఆర్ ఏ విధులు నిర్వహిస్తున్న వారిని రెగ్యులర్ చేస్తారనే ఆశతో తమ నియామకాల కోసం సుమారు దశాబ్దకాలంగా ఎదురుచూస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వారసుల స్థానంలో వి ఆర్ ఏ .లుగా విధులు నిర్వహిస్తున్న 3,797 మంది 61 సంవత్సరాల వి ఆర్ ఏ లు జూనియర్, రికార్డ్, ఆఫీసు సబార్డినెట్ లుగా నియమించి, రెగ్యులర్ స్కేలు అందించాలని జి ఓ 85 లో స్పష్టంగా పేర్కొన్న నేపథ్యంలో నియామకాలు చేపట్టేందుకు తగు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రికి పంపిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సూచించారు.

# డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

## -అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లాలోని UPHCబుట్టి రాజారామ్ కాలనీ, పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ను అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి శనివారం సందర్శించడం జరిగింది. ముఖ్యంగా జిల్లాలో డెంగ్యూ వ్యాధి కేసులను వివరాలు తెలుసుకొని డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా దోమలు అభివృద్ధి చెందకుండా తీసుకోవలసిన చర్యల గురించి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ప్రతి మంగళ ,శుక్ర వారాలలో డ్రై డే ను పాటించి ఇండ్ల చుట్టూ పరిసర ప్రాంతాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా నీటి నిలువలను వెంటనే తొలగించవలెను వర్షపు నీరు ప్రధానంగా కూలర్లు, ఫ్రిడ్జ్ ట్రేలు, కొబ్బరి బోండాలు, పాడైపోయిన పాత్రలు, టైర్స్ మొదలగు వాటిలో నీరు నిలిచి దోమలు అభివృద్ధి చెందును కావున వారానికి రెండు రోజులు డ్రై డే ను పాటించడం ద్వారా దోమలు అరికట్టి వ్యాధి ప్రబలకుండా జాగ్రత్త పడవచ్చు. జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లేదా ఆశా కార్యకర్తను సంప్రదించి రక్త పరీక్ష చేసుకొని వ్యాధి నిర్ధారణ అయినట్లయితే మందులు వాడడం ద్వారా వ్యాధిని నివారించి వ్యాధి వ్యాప్తి చెందకుండా జాగ్రత్త పడవచ్చని వారు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించి ఆసుపత్రుల నుండి వచ్చే వ్యర్థాలను వేరుపరిచి శాస్త్రీయ పద్ధతిలో పరిష్కరించవలెనని జిల్లాలోని కొన్ని ప్రవేట్ ఆసుపత్రులు వ్యర్థాలను మున్సిపల్ చెత్తలో వేసినట్లయితే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు. ఆసుపత్రులు తమ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో పరిష్కరించని 3 ఆస్పత్రులు గుర్తించి వారికి నోటీసులు జారీ చేయడం జరుగుతుంది. ఆస్పత్రులు నిబంధనలను పాటించని వారి పైన డి. ఆర్. ఏ. యాక్ట్ ప్రకారం వారి రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. సుజాత తెలిపారు. వీరితోపాటు ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



### సీజనల్ వ్యాధుల పట్ల

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

**సూర్య-పెద్దపల్లి టౌన్**



శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మున్సిపల్ పరిధిలోని పలు వార్డులో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని సానిటేషన్ పనులను సక్రమంగా నిర్వహించాలని డ్రైనేజ్ లో చెత్త నిల్వలేకుండా చూడాలని నీరు నిల్వఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలని మురికికాలువలు తీసిన వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని సానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. కూరగాయల మార్కెట్ ని సందర్శించి అనంతరం మటన్ మార్కెట్ ప్రక్కన మరియు హెూల్ సెల్ దుకాణాల ముందు సిమెంట్ గాజుల ఏర్పాటు చేయాలని మార్కెట్ యజమానులు మిగిలిన కూరగాయలను బయట పడేయకుండా అందులో వేసిట్లయితే మున్సిపల్ సిబ్బంది తీసుకవెళ్తారని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ ,సానిటరీ సూపర్ వైజర్ అనిల్, సానిటరీ ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి, పులిపాక రాజు,వార్డ్ ఆఫీసర్ భూమేష్,ఆల్కజవాన్లు జయరాజ్,మోహన్, వేణు,మేప్మా ఆర్పీ స్రవంతి, మెడికల్ ఆఫీసర్ మమత, ఏ ఎన్ ఎం సరోజ,ఆశ వర్కర్ మరియమ్మ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న సేవలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని మెదక్ ఎంపీ రఘునందన్ రావు శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన రఘునందన్ రావుకు ముందుగా ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రఘునందన్ రావు స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకొని స్వామి వారి సేవలో తరించారు. దర్శనం అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి, తీర్థప్రసాదాలను అందజేశారు. వారి వెంట ఆలయ అధికారులు, బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

# బొమ్మ తుపాకీ కల్గి ఉన్న వ్యక్తి పట్టివేత

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో శనివారం పెట్రోలింగ్ చేస్తుండగా బీర్పూర్ గ్రామంలోని స్కూల్ దగ్గర ఒక బొమ్మ తుపాకీ కల్గి ఉన్న వ్యక్తి సంచరిస్తూ కనిపించినట్టు ఎస్ ఐ కుమార స్వామి తెలిపారు. ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించి బొమ్మ తుపాకీని అతను అమెజాన్ లో కొనుక్కొని ఫోటో షూట్ నిమిత్తమై తీసుకొని వెళ్తున్నట్లు గుర్తించామన్నారు. ఇట్టి సంఘటన పై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కుమారస్వామి తెలిపారు.

# బీర్ బాటిల్లో పురుగు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ఓ వైన్స్ లో కొనుగోలు చేసిన బీర్ బాటిల్ లో పురుగు రావడంతో మద్యం ప్రియులు ఆందోళన చెందారు. వివరాల్లోకి వెళితే... హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో గల ఆర్ఆర్ వైన్స్ లో జమ్మికుంట మండలం వెంకటేశ్వర్ల పల్లె గ్రామానికి చెందిన పుల్లూరి సంపత్ అనే వ్యక్తి కింగ్ ఫిషర్ లైట్ బీర్ తీసుకొని తాగుతుండగా అందులో ఒక పురుగు వచ్చింది. దానిని గమనించిన వ్యక్తి ఆందోళనకు గురయ్యాడు. దానిని కౌంటర్ లో చూపగా పురుగు వచ్చిన బీరుని తీసుకొని మరో బీరు ఇచ్చారు. బీరు బాటిల్ లో పురుగు రావడంతో అక్కడున్న మద్యం ప్రియలు ఆందోళన చెంది ఎందుకు పురుగులు వచ్చాయో చెప్పాలని షాపు వారిని అడిగారు. ఎక్సైజ్ అధికారులు స్పందించి బీరు బాటిల్లో పురుగు రావడం పై దృష్టి సారించి వైన్స్ లోని మద్యాన్ని తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.